# సంక్షేమ పథకాలపై చర్చ పెట్టండి

- ఇంటింటికీ వెళ్లి ఓటు అడగండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి మండలాల బూత్ కమిటీలతో సమావేశం




వేములవాడలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

వేములవాడ, నవంబర్11: బూత్ స్థాయి కార్యకర్తలు సంక్షేమ పథకాలు అభివృద్ధిపై ఇంటింటికీ వెళ్లి చర్చ పెట్టి ఓట్లు అడుగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ సూచించారు. శనివారం పట్టణంలోని చల్మెడ నివాసంలో వేములవాడ, వేములవాడ రూరల్ మండల స్థాయి బూత్ కమిటీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన తొమ్మిదిన్నర ఏండ్లల్లో రాష్ట్రంలో అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించామని చెప్పారు. వైద్య రంగంలోనే ఈ రోజు వేములవాడలో ఏరియా దవాఖానను ఏర్పాటు చేయడమే కాకుండా, ఇక్కడి ప్రజలకు అత్యాధునిక మోకాలు కీలు మార్పిడి వంటి వైద్య చికిత్స నిర్వహించడమే ఇందుకు నిదర్శనం తెలిపారు. అనేక సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తున్నామని, ఇంటింటికీ ఏదో ఒక సంక్షేమ పథకం అంది ఉంటుందని, మీరు వెళ్లి చర్చించి ఓటు అడగాలని సూచించారు. మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు కూడా చాలా గొప్పగా ఉన్నాయన్నారు. సౌభాగ్య లక్ష్మీ పథకం గురించి మహిళలకు వివరించాలన్నారు. ₹400కే సిలిండర్ అందించబోతున్న విషయం చెప్పాలన్నారు. సూక్ష్మ ప్రణాళికతో సంవత్సరంలో పరిపాలన అందిస్తామని, ఇందులో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంగా పని చేస్తుందన్నారు. యువతకు లక్షా 60వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో విద్యా, వైద్యం, వ్యవసాయం, ఇంజినీరింగ్ పోలీస్ వంటి విభాగాల్లో కోటా భర్తీ చేశామన్నారు. ప్రతి విషయం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందని యువకులకు వివరించాలని సూచించారు. 32వేల ఉద్యోగాలను రెగ్యులర్ చేశామన్నారు. హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా ఎదగడమే కాకుండా, ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు కూడా యువతకు వచ్చాయని వీటన్నింటిపై చర్చలు జరుగాలని చెప్పారు. హైదరాబాద్‌లో ఒడిశా, బిహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల నుంచి వచ్చి 30లక్షల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, గోస్కుల రవి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఏఎంసీ చైర్మన్ ప్రభాకర్‌రావు, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచరణ్‌రావు, ఆకుల దేవరాజం, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మల్లేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, వైస్‌ఎంపీపీ ఆర్సీ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు పాల్గొన్నారు.

### ఒక్క ఓటరూ మిస్‌కావొద్దు

చందుర్తి, నవంబర్ 11: బూత్‌లవారీగా ఒక్క ఓటరూ కూడా మిస్‌కావొద్దని, ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను వివరించాల్సిన బాధ్యత బూత్ కమిటీ అధ్యక్షులదేనని బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ సూచించారు. శనివారం లింగంపేటలో గల చార్వాక ట్రస్టులో చందుర్తి, రుద్రంగి మండలాల బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పేవారు వస్తారని, మనం చేసిన మంచిపనులను ఓటర్లకు వివరించాలన్నారు. సబ్బండవర్గాల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సామాజిక వర్గాల వారీగా నిధులను కేటాయించగా, అభివృద్ధి పనులను శరవేగంగా నిర్వహించిన విషయాన్ని వివరించాలని సూచించారు. ఓటర్లను విరివిగా కలుస్తూ, పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే బాధ్యత బూత్ అధ్యక్షులదేనని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. మహిళలు, వృద్ధులు, యువత, దివ్యాంగులను కలిసి సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎంపీపీ గంగం స్వరూపారాణి, బీఆర్‌ఎస్ చందుర్తి మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వేములవాడలో సమావేశానికి హాజరైన బూత్ స్థాయి కార్యకర్తలు



మానాల రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి వేములప్రశాంత్‌రెడ్డి

- ₹100కోట్లతో ఉమ్మడి మానాలను అభివృద్ధి చేసిన
- ప్రగతి చూసి మరోసారి ఆశీర్వదించండి
- బాల్కొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి వేములప్రశాంత్‌రెడ్డి
- మానాలతోపాటు గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

# నేను ఎప్పటికీ మీ బిడ్డనే..

రుద్రంగి, నవంబర్ 11: నేను ఎప్పటికీ మీ బిడ్డనే.. మీరు నాపై చూపిస్తున్న ప్రేమ ఎల్లప్పుడు ఇలాగే ఉండాలి.. ఉమ్మడి మానాలపై ఉన్న ప్రేమతో ₹100కోట్లతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన.. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడినయ్.. మీ కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి.. అని బాల్కొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర రోడ్డు, భవనాల, రవాణా, శాసనసభ వ్యవహారాలశాఖల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన రుద్రంగి మండలం మానాలతో పాటు బడితండా, దేగావత్‌తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు, మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలు, డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ₹100కోట్లతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. 762మంది గిరిజనులకు 1,750 ఎకరాల్లో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు. మానాల ప్రజలంతా నా కుటుంబ సభ్యులేనని.. నా వద్దకు వచ్చిన ప్రతిఒక్కరికీ ఏ పనైనా చేశానన్నారు. హనుమాన్‌తండా నుంచి గొర్రె గుండం వరకు ₹కోటీ12లక్షలతో బీటీ రోడ్డు, తాతమ్మ ఒర్రె వద్ద ₹2.20కోట్లతో బ్రిడ్జి పనులు, ₹60లక్షలతో 11 కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. బడితండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. గైదిగుట్టతండాలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టామన్నారు. గిరిజన తండాలను కలుపుతూ 6.5 కిలో మీటర్ల రింగు రోడ్డుకు బీటీ రోడ్డు వేశామన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ₹20లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామన్నారు. ₹8.50కోట్లతో మానాల-మరిమడ్ల రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ మోసపు మాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు తొట్టిపాటి నరసింహ నాయుడు, కమ్మర్‌పల్లి జడ్పీటీసీ రాజాగౌడ్, వైస్‌ఎంపీపీ పీసరి భూమయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, ఎంపీటీసీ గుగులోత్ గంగీబాయి, సర్పంచులు దేగావత్ సరిత, మోహన్, మంగీలాల్, రమణయ్య, మాలీ, లలిత, సరిత, మేన, నేతలు రాజారాం, అంబర్‌సింగ్, సుందర్, నరేశ్‌నాయక్, నాయిని రాజేశం, రాందాస్, గజన్, భూమనాయక్ పాల్గొన్నారు.



మానాలలో మంత్రి ప్రశాంత్‌రెడ్డికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# సంక్షేమ పథకాలే అభివృద్ధికి నిదర్శనం

గంభీరావుపేట, నవంబర్ 11: సీఎం కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గ్రామాల అభివృద్ధికి నిదర్శమని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా శనివారం నాగంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండూరి మట్లాడుతూ, గ్రామాల్లో జరిగిన ప్రగతిని చూసి పనిచేసే నేత రామన్నకే మరసారి పట్టంకట్టాలని కోరారు. ఇక్కడ ఉప సర్పంచ్ శంకర్‌గౌడ్, నేతలు వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, ఎల్లం, మహేశ్‌రెడ్డి, లింగం, మద్దుల మల్లారెడ్డి, పద్మారెడ్డి ఉన్నారు.



నాగంపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న కొండూరి రవీందర్‌రావు, నాయకులు

# కాంగ్రెస్, బీజేపీలవి ఝూటా మాటలు

- నమ్మితే మోసపోతరు
- వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రచారం



ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

మేడిపల్లి, నవంబర్ 11: 'కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి పట్టిన శని. వాళ్లతో చాలా ప్రమాదం. నోరు తెరిస్తే చాలు అన్నీ ఝూటా మాటలే. నమ్మితే మోసపోతరు. మళ్లీ పాథ కథే అయితది' అని వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జగిత్యాల జడ్పీ ఉపాధ్యక్షుడు ఒద్దినేని హరిచరణ్ రావు, పార్టీ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్నతో కలిసి మేడిపల్లి, భీమారం మండలాల్లోని రంగాపూర్, కాచారం, విలయతాబాద్, వెంకట్రావుపేట్, రాగోజిపేట్, ఒడ్యాడ్, కమ్మరిపేట, భీమారం మండల కేంద్రం, గోవిందారం, పసునూర్, మోత్కురావుపేట, రాజలింగంపేట గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి అని చెప్పారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న తనను గెలిపిస్తే, వరద కాలువపై ఎత్తిపోతల పథకంతో మేడిపల్లి, భీమారం మండలాలను సస్యశ్యామలం చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఆరు నెలల్లోగా లింక్ రోడ్ల సమస్యలతో పాటు అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాగా, ఆయా గ్రామాల్లో చల్మెడకు మహిళలకు ఘన స్వాగతం పలికారు. వెంకట్రావుపేటలో మాజీ సర్పంచ్ అంగడి ఆనందం ఆధ్వర్యంలో చల్మెడకు నాగలిని బహూకరించారు.

### కాంగ్రెస్, బీజేపీ నుంచి వలసల వెల్లువ

మేడిపల్లి మండలం పోరుమల్లకు చెందిన శివసేన, యువసేన యూత్ సభ్యులు సుమారు 40 మంది కాంగ్రెస్, బీజేపీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. మేడిపల్లి బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎంపీపీ ఉమాదేవి, రత్నాకర్ రావు, యువ నాయకుడు వంశీ రావుల ఆధ్వర్యంలో చేరగా, వారికి చల్మెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రంగపూర్ గ్రామానికి చెందిన యువకులు, కాచారం గ్రామానికి చెందిన 30మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు చల్మెడకు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఉమా, రాజా రత్నాకర్‌రావు, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు రవీందర్ రావు, పానుగంటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య, ఆదిరెడ్డి, వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, నాయకులు అంకం సాగర్, రావు శ్రీనివాస రావు, అంగడి ఆనంద్ కుమార్, ఎండీ రాజబోస్ తదితరులు ఉన్నారు.